కథానిక

# స్త్రీ హృదయం

సిద్ధాంతి మల్లికార్జునం

శకుంతల కాపురానికి వెళ్ళి రెండు మాసాలే అయింది. ఈ రెండు మాసాలలో, ఆమె వితంలో మరపురాని సౌఖ్యం అనుభవించింది.

శకుంతలభర్త మంచివాళ్ళలో మంచివాడు. తడు శకుంతలను మనసారా వలచి వరించి వాహం చేసికొన్నాడు. భార్యను సంతోషపెట్టడానికి అతడు చేసిన పనులు ఏభర్తగాని సివుండడని చెప్పడంలో వెనుకాడక్కర్లేదు. జంగా అతడి ప్రేమకు శకుంతల ఉక్కిరిక్కిరై పోయింది.

అతడి ప్రవర్తన ఆమెకు చాలా ఆశ్చర్యం లుగచేసింది. ఆమెకు తెలిసినంతమటుకు భర్తవ్వరు తమ భార్యలను ఇంతగా ప్రేమించటం దు. ఆమె తల్లిదండ్రులుగాని, అన్న వదినెలు గాని, ఎప్పుడూ కీచులాడుకోవటమే!

తన భర్తలాంటి భర్తలు యీ ప్రపంచంలో ండనే వుండరని శకుంతల దృఢంగా నమ్మింది. లాంటి భర్త తనకు దొరికినందుకు ఆమె ంతోషం చెప్పనలవికాదు. ఒక్కొక్కప్పుడు న అదృష్టాన్ని తలచుకొని ఆమె చాలా గర్విస్తూండేది.

ఆమె నివసించేది అత్తగారిల్లని ఆమె న్నడూ అనుకోలేదు. అసలు అలాంటి భావాకి అవకాశమే లేకపోయింది. ఆమె అత్తగారు హాభక్తురాలు. కోడలు ఇంట్లో అడుగుపెట్టిన ణమే, ఆమెచేతిలో, యీ సంసారాన్ని, తన ుద్దుల కొడుకుని పెట్టింది. ఇప్పుడామెకు ంసారపు గొడవలే అక్కర్లేదు.

తత్ఫలితంగా శకుంతలే ఇప్పుడు ఇంటి యజమానురాలైంది. అత్తగారు, భర్తగారు, దాసీలు, అందరు తన కనుసన్నల్లోనే మెదులుతున్నారు. ఈ పదవి, ఇంత వయసులో, ఇంత లభంగా, ఇంత త్వరలో, శకుంతల వంటి త్తకోడళ్ళకు సంక్రమించడం చాలా అరుదు!

శకుంతలకు యీ గృహరాణి పదవి వచ్చి ఇప్పటికి రెండుమాసాలు పూర్తిఅయి, మూడవ మాసం జరుగుతూంది. ఈ మూడవ మాసం ఆమెలో కొంత మార్పు తెచ్చింది. ఇంత అదృష్టంతో తులతూగే యువతి కుండవలసిన ఉత్సాహం, సంతోషం, శకుంతలలో కనుపించడంలేదు. ఎప్పుడూ దిగాలుపడి వుంటుంది. చేసే పనులలో మనసు లగ్నంకావడంలేదు. అలవాటు ప్రకారం అన్నిపనులు చేసికొంటూంది. నవ్వినాసరే, ఆ నవ్వులో విషాదచ్ఛాయలు బయటివాళ్ళకు కనుపిస్తూండేవి. భర్త వచ్చినప్పుడు ఆమె ఎంతో వుత్సాహంగా వుంటుంది కాని, అదంతా ప్రయత్నించినట్లుగా వున్నట్లు అతను గ్రహించాడు.

ఇది గ్రహించినప్పటి నుండి అతని మనసు పరిపరివిధాల పోతూవచ్చింది. శకుంతల హృదయపూర్వకంగా తనని ప్రేమించడం లేదేమోననే సంశయం అతణ్ణి పట్టుకుంది. కాని ఆమె అమాయకపు చిరునవ్వులో విషాదచ్ఛాయలతోపాటు స్వచ్ఛమైన ప్రేమ వీచికలు కూడా అతనిదృష్టి నెదుర్కొంటూండేవి. ఈ ప్రేమ దృక్కులు అతని సంశయాన్ని ఎప్పటికప్పుడు ఖండిస్తూండేవి. తత్ఫలితంగా అతడు అగాధమైన మనోవ్యథపాలైనాడు.

నానాటికీ శకుంతల చిక్కిపోతూంది. ఆహారంకూడా క్రమంగా ఆమె తీసికోడంలేదు. పరాకు ఎక్కువైంది ఆమెకు. దాసీలందరు యీ మార్పును అప్పుడే పసిపట్టారు. అమ్మగారు కడుపుతో వున్నారని ఒకరితో ఒకరు గుసగుసలాడుకుంటూ చాలా సంతోషపడుతున్నారు. అప్పటినుంచి వాళ్ళు శకుంతలకు యింకా ఎక్కువ సేవచెయ్యడం ప్రారంభించారు. ఆమె అత్తగారుకూడా యీ విషయం తెలిసికొని

లోలోపల అపరిమితమైన ఆనందం అనుభవించింది.

శకుంతల భర్తకు అసలు యీ సందేహమే పొడసూపలేదు! ముక్కుకు సూటిగా వెళ్లడమే అతని స్వభావం. రోజురోజుకూ తన సంశయాన్నే బలపరుచుకుంటూన్నాడు.

ఒకనాటి రాత్రి శకుంతల యథాప్రకారంగా పడకటింటికొచ్చింది. ఆమె మునుపటిలాగా కాకుండా మెల్లిగా నడవటంచేత యీ మెకు జబ్బు ఏదైనా సంక్రమించిందేమోనని, భర్త ఉద్దేశపడ్డాడు. ఆమెవచ్చి పరుపు మీద కూర్చుంది.

"శకుంతలా ఏమిటో ఒకరకంగా వుంటూన్నావే యీమధ్య" అన్నాడు ఆమె భర్త.

"నేనా! ఏం ఎట్లా వుంటూన్నాను" అని విప్పారిన కళ్ళతో ఆశ్చర్యకరంగా భర్తవైపు చూచింది శకుంతల.

"అవును. ఎప్పుడూ ఏదో దీర్ఘంగా ఆలోచిస్తూన్నట్లు కనుపిస్తావు...ఏమైనా బాధగా వుందా?" "ఏమీలేదు...మీరు చాలా తమాషాగా మాట్లాడుతున్నారేం యివ్వాళ" అంటూ చిరునవ్వుతో భర్తను చూచింది శకుంతల.

ఆ చూపుతో భర్త అనుమానాలన్నీ నశించాయి. ఆమె నిష్కల్మష హృదయం ఆ కళ్ళలో తళతళ మెరిసింది. ఆ కాంతికి అతడు తాళలేకపొయ్యాడు. దగ్గరగా జరిగి ఆమెను కౌగలించుకున్నాడు.

"నువ్వు సరిగా అన్నం తినటంలేదని అమ్మ చెప్పింది......వంటమనిషి బాగా చెయ్యటం లేదా?"

"అబ్బే!...ఆమె వంటతప్పు మరేమీ గిట్టదేమోనని సందేహిస్తున్నాను."

"మరి అన్నం తినటంలేదేం? ఒళ్లు సరిగా లేదా?"

"బాగానేవుంది. అన్నిసాదకాలు మరచిపోకుండా తింటూనేవున్నా. కాఫీలు, ఫలహారాలు, భోజనాలు, అన్నీ, వేళ తప్పకుండానే జరిగిపోతున్నాయి...ఇక్కడికి వచ్చిన తర్వాత కొంచెంకండ పెట్టినట్లుగా వున్నాను" అంది నవ్వుతూ.

"నీ మొహం. ఏమీ లేదు. రోజురోజుకూ చిక్కిపోతున్నావు. నీ వంట్లో సరిగాలేదు... రేపు డాక్టర్ దగ్గరికి వెళ్దాం" అన్నాడతడు.

శకుంతల గది తలుపుమూసి పడుకుంది.

మర్నాడు పొద్దున భార్యాభర్తలిద్దరు డాక్టరుదగ్గరికి వెళ్ళారు. డాక్టరు ఆమెను పరీక్ష చేశాడు. కాని ఆమె నేమీ ప్రశ్నించలేదు. రెండు ఖరీదైన టానిక్కులు, మాత్రలు రాసిచ్చి అవి తీసికొమ్మని చెప్పి పంపాడు.

* * *

నెల రోజులు జరిగాయి. కొన్ని మందులన్నీ శకుంతల పుచ్చుకుంది. కాని ఆమె మారలేదు సరికదా ఇంకా కొంచెం చిక్కిపోయింది. మనిషి తగ్గకపోయినా, ఆమెలో మునుపటి ఉత్సాహంగాని కళ్ళలో మెరుపుగాని ముఖంలో వికాసంగాని, రోజా పువ్వులాంటి పెదవుల్లో చిరునవ్వుగాని కనుపించడంలేదు.

అత్తగారికి భర్తకు ఆందోళన ఎక్కువైంది. పాత డాక్టర్ని మాన్పించి అంతకంటే పేరు ప్రతిష్ఠలు, డబ్బు సంపాదించిన డాక్టరుదగ్గరికి ఆమెను తీసికొని వెళ్ళారు. వచ్చినవారు శ్రీమంతులని తెలిసి డాక్టర్ శకుంతలను నిదానంగా పరీక్షించాడు. ఆమె శరీరంలో విటమిన్స్ లోపించాయని డాక్టరు తెలిసికొన్నాడు. అందుకై నూరు మల్టివిటమిన్ మాత్రలు వుపయోగించవలెనని డాక్టరు చెబుతూ, 30 ఇంజెక్షన్లు పుచ్చుకోవాలన్నాడు. రెండు వారాల్లో శకుంతలజబ్బుపూర్తిగా నయమౌతుందన్నాడు.

అలాగే నూరు మాత్రలు, 30 ఇంజెక్షన్లు తీసికుంది శకుంతల. కాని డాక్టరు చెప్పినంత గుణం కనుపించలేదు. కొంచెం ఆకలి మాత్రం ఎక్కువైంది శకుంతలకు. ఈ గుణంచూచి మరొక పాతిక ఇంజెక్షన్లు యిచ్చాడు డాక్టరు. తత్ఫలితంగా ఆమెఒంట్లో అక్కడక్కడ కొన్ని కురుపులు లేచాయి. ఆమెకు బలం రాలేదు. శరీరం వాడిపోయింది. ఇదివరకులాగా ఇప్పుడామె మాట్లాడటం లేదు. పగలు కూడా ఎక్కువసేపు పడకలోనే వుంటూంది.

ఈ విషయం తెలిసి, ఆమె తల్లి వచ్చింది చూచిపోవడానికి. ఆమె వచ్చిన తర్వాత శకుంతల జబ్బు కొంత కుదిరినట్లుంది. కూతుర్ని

తనతో వూరికి పంపమని ఆమె అల్లుణ్ణి వియ్యపురాలిని అడిగింది. పంపించడానికి వాళ్ళేమీ అడ్డు చెప్పలేదు కాని, ఆ చిన్న వూళ్ళో సరైన మందిచ్చే డాక్టర్లు లేకపోవడంచేత ప్రస్తుతం ఇక్కడేవుంటే శకుంతల జబ్బు పూర్తిగా నయమవుతుందని అల్లుడు, వియ్యపురాలు ఆమెకు నచ్చ చెప్పారు.

ఒక పదిహేను రోజులపాటు శకుంతలతల్లి అక్కడేవుండి కొత్తనయం కాగానే ఆమె వెళ్ళిపోయింది. ఆమె వెళ్ళిపోయినప్పటి నుండి శకుంతల జబ్బు వృద్ధి చెందసాగింది. తల్లి నుండి ఎడబాటు కారణమేమోనని అందరూ మొదట అనుకున్నారు.

ఎవ్వరూ చెంతలేని సమయాల్లో శకుంతల ఎందుకో దుఃఖిస్తూండేది. ఒకనాడు భర్త అది చూచి ఆమెను పరిపరి విధాల ప్రశ్నించాడు కాని తృప్తికరమైన జవాబు రాబట్టలేక పొయ్యాడు. చివరకతనికి విసుగు, కోపం కూడా వచ్చాయి. ఆమె జబ్బునుగూర్చి అతనికి ఆందోళన మరీ ఎక్కువైంది.

ఒక వారంరోజులు హోమియోపతి వైద్యం చేయించారు. ఆ వారంలో ఏలాటి గుణమూ కనుపించలేదని ఆవైద్యం మాన్పించారు. ఆఖరుకు శకుంతలను మ్రేడాసుకు తీసికొని వెళ్లారు.

ఒక లేడీ డాక్టరు రహస్యంగా శకుంతలను పరీక్షించింది. కొన్ని ప్రశ్నలడిగింది. చివరకామె హిస్టీరియా వ్యాధితో బాధపడుతూందని కొన్ని మందులు వ్రాసిచ్చింది. కొన్నాళ్లు ఆమందులు వాడారుకాని గుణం కనుపించలేదు. మరికొంతకాలం వుంటే గుణం కనుపిస్తుందని, ఇలాటి జబ్బులు నయం కావడానికి కొంత ఆలస్యం కాకతప్పదని డాక్టరు బోధించింది చింది వాళ్ళకు. కాని బంధువుల వత్తిడివల్ల సలహాలవల్ల యీ వైద్యం మధ్యలోనే మానవలసి వచ్చింది.

బంధువుల సలహా ననుసరించి మంచి పేరు పడ్డ డాక్టరుదగ్గరికి వెళ్ళారు వాళ్లు. శకుంతల జబ్బుచరిత్రను సావకాశంగా విని పరీక్షచేసి, ఆమెకు క్షయవ్యాధి ప్రారంభ దశలో వుండి వుంటుందని, ఎందుకైనా మంచిదని ఎక్స్‌రే తీయించమన్నాడు ఆ డాక్టరు!

ఈమాట వినగానే శకుంతల భర్తకళ్ళల్లో నీళ్లుతిరిగాయి. ఇంత శ్రమపడితే చివరకిదా ఫలితమని ఒంటరిగా చాలా దుఃఖించాడు. శకుంతల ఆరోగ్యంకొరకు ఎంత ధనమైనా కర్చుపెట్ట తలచుకున్నాడు.

డాక్టరు సలహా ప్రకారం ఎక్స్‌రే ఫొటో తీయించారు. ఆ ఫొటోను పరీక్షచేసి ఇంతవరకు ఆవ్యాధి చిహ్నాలేమీ కనుపించడంలేదనీ, బలానికి, బాగా ఆకలిపుట్టడానికని కొన్ని మందులు రాసిచ్చాడు. ఆరోగ్యం బాగుపడటానికి ఆకుకూరలు, పండ్లు, పాలు, వెన్న, మజ్జిగ, తేనె మొదలైనఆహారపదార్థాలనువిరివిగావాడుతూ, పరిశుభ్రమైన గాలివీచే ప్రదేశంలో కొంతకాలం శకుంతల నివసించడం చాలా అవసరమని డాక్టరుగారు చెప్పారు.

క్షయ వ్యాధి చిహ్నాలేమీ లేవనగానే శకుంతల భర్తకు పోయిన ప్రాణాలు తిరిగి వచ్చినట్లయినాయి. సముద్రపుగాలి చాలా మంచిదని ఎవరో చెప్పుకుంటూండగా అతను విన్నాడు. ఈ డాక్టరు కూడా అదే మంచిదన్నాడు. అందుచేత సముద్రతీరంలో వుండే వూరికిపోయి అక్కడే కొంతకాలం కాపురం చేస్తే శకుంతల ఆరోగ్యం బాగుంటుందని, రామాయపట్నంలో ఒక అద్దెయిల్లు తీసికొని అక్కడ కాపురం పెట్టారు.

రామాయపట్నం సముద్రతీరంలోని ఒక పెద్ద పల్లెటూరు. ఆ వూరినిండా మామిడి తోపులు చౌక (సర్వీ) తోపులు చాలా వున్నాయి. ఆ వూళ్ళో ఒకటే వీధి వుంది. ఇంచుమించు ప్రతి యింటికీ సముద్రం కనిపిస్తూంటుంది. సాధారణంగా యిలాటి రోగులు ఆ వూళ్ళో కాపురం చేస్తూంటారు. ఆ వూళ్ళో ఒక ప్రకృతి వైద్యశాల నడిపిస్తూన్నాడు, ఒకవైద్యుడు. ఆచుట్టుపక్కల అతడికి మంచిపేరుంది. ఎక్కడెక్కడ నుండో రోగులువచ్చి ప్రకృతి చికిత్సచే సంపూర్ణారోగ్య వంతులై వెడుతూంటారు.

రామాయపట్నంలోకాపురంపెట్టి దాదాపు నెలరోజులు కావస్తూన్నప్పటికీ శకుంతల మునుపటి శకుంతల కాలేదు. చంద్రుని మొహంలో నల్లని మచ్చలాగా శకుంతల చక్కని మొహంలో విషాదరేఖలు కనిపిస్తున్నాయి.

కళ్లు ఎంతో లోతుకు వెళ్ళినట్లున్నాయి. పంజరంలో చిలకలాగా ఆమె బాధకు అంతులేకుండావుంది. ఇన్ని వైద్యాల ఫలితంగా ఆమె జీర్ణకోశం చెడిపోయింది. ఇప్పుడు అన్నం అసలే ముట్టడంలేదు. రాత్రిళ్లు సరిగా నిద్రించడం లేదు. శూన్యదృక్కులు ప్రసరిస్తూంటుంది ఎల్లప్పుడు.

దగ్గర తీసి భర్త ఏమైనా ప్రశ్నిస్తే ఊరికే కళ్ల నీరు నింపుతుంది. ఎందుకలా దుఃఖిస్తావంటే ఏమీ లేదంటుంది. ఏమైనా కోర్కెలుంటే చెప్పమని భర్త గుచ్చిగుచ్చి అడిగితే ఏమీ లేవని కళ్ల నీళ్లగుండా నవ్వుతుంది అతన్ని చూచి. ఏమిటో ఆమె స్థితి ఆమెకే అర్థం కాలేదు. ఆ అర్థంకాని ఆమె స్థితిని చూచి భర్త లోలోపల కుమిలిపోతున్నాడు. కొలది కాలంలో ఇద్దరూ ఉన్మాదావస్థ పాలయ్యేలా గున్నారు.

శకుంతల భర్తకేమీ పాలుపోక ఒకనాడు ఆమెను ప్రకృతి వైద్యశాలకు తీసికొని వెళ్ళాడు. ఆమె కథంతా విని వైద్యుడు కొన్ని ప్రశ్నలడిగాడు భర్త అనుజ్ఞతో. అతను అడిగిన ప్రశ్నలు భర్త ఎదుట అడగలేదు.

"అమ్మాయ్ ఎందుకమ్మా ఎప్పుడూ అలా వుంటావ్?"

"............"

"భయపడవద్దమ్మా, నేను నీ తండ్రిననుకో తల్లి... చెప్పు. నీకు ఎట్లా వుంటుంది? ... ఏమైనా భయమా?"

"లేదండి."

"అన్నం బాగా సహిస్తుందా."

"ఆఁ."

"బాగా నిద్ర పట్టుతుందా?"

"అంత బాగా పట్టదు."

"ఐతే నీకు నిద్రలో కల లేమైనా వస్తాయా అమ్మాయ్."

"వస్తాయండి."

"వాటివల్ల నీకేమైనా భయం కలిగిందా ఎప్పుడైనా?"

"లేదండీ."

"ఎవరైనా చనిపోయినట్లు వస్తాయా?"

"అబ్బే. అలాంటి వేవీ రావు."

"నీభర్త ఎప్పుడైనా కలలో కనుపించాడా తల్లీ?"

"లేదు."

"మీ అత్తగారు నిన్ను బాధించినట్లు ఎప్పుడైనా కలలు కన్నావా?"

"లేదు"

"మీ అత్తగారు ఎలాంటివారు?"

"అంత ఉత్తమురాలు ఎక్కడా వుండదండి."

"నీ భర్త మంచివాడేనా?......నీ మీద ప్రేమగా వుంటాడా?"

"..........."

"అమ్మా సిగ్గుపడవద్దమ్మా. నేను నీ తండ్రినమ్మా. చెప్పు నాయనా."

"అలాగే వుంటారు"అన్నది తలవంచుకొని.

"ఒక్క ప్రశ్న అడుగుతాను...నీకు రోజూ కలలు వస్తూంటాయా?"

"ఆఁ!"

"ఎవరెవరు అగుపడతారమ్మా కలలో?"

"ఎక్కువగా మా అమ్మ కనుపిస్తుంది."

"ఇంకా."

"మా అన్నలు నాన్న, చెల్లెల్లు, మాపక్క ఇంటి అమ్మాయిలు, వదినెలు, స్నేహితురాళ్లు, నాతో చదువుకున్న పిల్లలు కనుపిస్తారు." అని చెప్పింది శకుంతల, కొంత ఉత్సాహంతో.

ఇదంతా విని బైట కాచుకొనివుండే భర్తను పిలిచి అన్నాడు వైద్యుడు.

"ఎన్నాళ్లనుండి మందు ఇప్పిస్తున్నారండి యీ అమ్మాయికి."

"దాదావు మూడు నాలుగు మాసాలనుండి ఇప్పిస్తున్నాం."

"ఓహో ... అయితే ఇకమీదట యీ అమ్మాయికిఎలాంటి మందైనాసరే ఇప్పించవద్దు. ఇప్పటికే యీమె ఆరోగ్యం చెడింది."

"అయితే ఏం చెయ్యమంటారు" అన్నాడు శకుంతల భర్త కొద్ది నిరాశతో.

"ఏమీ అక్కర్లేదు. నాలుగు మాసాల పాటు అమ్మాయిని పుట్టింటిలో ఉంచడి. ఈ నాలుగు మాసాలు మీరుమాత్రం ఆమెకు కనిపించవద్దు" అన్నాడు వైద్యుడు.